ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్,జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగాం
ఉమ్మడి వరంగల్ జిల్లా
జనవరి 01,గురువారం 2026

వర్ధన్నపేట నియోజకవర్గ
ప్రజలకు నూతన
సంవత్సర శుభాకాంక్షలు
తెలిపిన
ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



## లింగల గణపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- నిద్రమత్తులో డీసీఎంను ఢీకొట్టిన కారు
- ఒకరు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు



2లో

## జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజలు చేపట్టిన ప్రతి కార్యం
నిర్విఘ్నంగా విజయవంతం కావాలి
జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



2లో

### శివాజీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం

# దుర్మార్గపు చర్య

చత్రపతి శివాజీ కేవలం ఒక వ్యక్తి కాదు, దేశ ఆత్మగౌరవానికి, హిందూ సంస్కృతికి ప్రతీక
శివాజీ విగ్రహం ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
తప్పు చేసిన వారిని కాపాడే ప్రయత్నం చేస్తే బిజెపి ఆధ్వర్యంలో
రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతాం
బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**రాయపర్తి, డిసెంబర్ 31,తరంగాలు** :రాయపర్తి మండలం బంధన్ పల్లి గ్రామంలో మహావీరుడు, ధర్మరక్షకుడు అయిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు కాల్చి ధ్వంసం చేయడం అత్యంత ఖండనీయమైన, దుర్మార్గపు చర్య అని బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు తీవ్రంగా మండిపడ్డారు.బుధవారం మండలంలోని బంధం పల్లి గ్రామంలో ధ్వంసానికి గురైన

2లో

### సంఘాలది కపట నాటకం..

# సర్కార్‌ది స్నేహ హస్తం.!

పదేళ్ళ నిద్రపోయిన సంఘాలే..
నేడు మొసలి కన్నీరు కారుస్తున్నాయి
ఆ ఆందోళనల వెనుక ఉన్నది జర్నలిస్టుల
సంక్షేమం కాదు.. స్వార్థ రాజకీయమే
రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది జర్నలిస్టు ఫ్రెండ్లీ విధానం
తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ స్పష్టీకరణ
కమిషనర్‌తో భేటీలో సమస్యల పరిష్కారంపై హామీ



2లో

**హైదరాబాద్,డిసెంబర్ 31,తరంగాలు:** "ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అక్రిడిటేషన్ రగడకు కారణం ప్రభుత్వం కాదు.. దశాబ్దాలుగా వ్యవస్థను శాసిస్తున్న కొన్ని యూనియన్ల స్వార్థమే. గత బి. ఆర్. ఎస్. ప్రభుత్వ హయాంలో పదేళ్లుగా పెదవి విప్పని, పాదం కదపని నాయకులు.. ఇప్పుడు చేస్తున్న ధర్నాలు కేవలం 'కపట నాటకాలు' మాత్రమే. కానీ రేవంత్ రెడ్డి

### ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకూ

# పోరాటం ఆగదు

కరీంనగర్ నుంచే మరో ఉద్యమానికి శ్రీకారం
250 గజాల స్థలం హామీ అమలయ్యే వరకూ
ప్రజాక్షేత్రంలో పోరాటం: కల్వకుంట్ల కవిత




**కరీంనగర్, డిసెంబర్ 31 (తరంగాలుప్రతినిధి)**:కరీంనగర్ గడ్డపై ప్రారంభమైన ప్రతి ఉద్యమం విజయవంతమైందని, అదే స్ఫూర్తితో నేడు తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం కోసం చేపట్టిన పోరాటం కూడా తప్పకుండా విజయం సాధిస్తుందని కల్వకుంట్ల కవిత ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్ నుంచి మొదలైన ఈ ఉద్యమం రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనుందని ఆమె పేర్కొన్నారు.కరీంనగర్ నుంచి ప్రారంభమైన ఈ పోరాటం త్వరలోనే తెలంగాణలోని అన్ని జిల్లాలకు విస్తరిస్తుందని కవిత స్పష్టం చేశారు. ఉద్యమకారులంతా ఏకం అయి పోరాటాన్ని మరింత

5లో

## అగ్రంపహాడ్ జాతర ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో

# పూర్తి చేయాలి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి




**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 31, తరంగాలు:** అగ్రంపహాడ్ సమ్మక్క, సారలమ్మ జాతరకు అధికారులు సమన్వయంతో తగిన ఏర్పాట్లను పూర్తి చేసి విజయవంతంగా నిర్వహించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ లోని శ్రీ సమ్మక్క, సారలమ్మ ఆలయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి జాతర ఏర్పాట్లు, నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ముందుగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి అమ్మవార్లను దర్శించుకున్నారు.



4లో

# శివాజీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం దుర్మార్గపు చర్య

మొదటిపేజీ తరువాయి



చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని బిజెపి శ్రేణులతో కలిసి ఎర్రబెల్లి ప్రదీప్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగాఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ,చత్రపతి శివాజీ మహారాజ్ అనేది కేవలం ఒక వ్యక్తి కాదు, దేశ ఆత్మగౌరవానికి ,హిందూ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. అటువంటి మహానుభావుని విగ్రహంపై దాడి చేయడం ద్వారా కాంగ్రెస్ నాయకులు వారి సంస్కృతి వ్యతిరేకతను, దేశభక్తి లేమిని మరోసారి నిరూపించుకున్నారని విమర్శించారు.ఇలాంటి చర్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, విగ్రహ ధ్వంసానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పిదం చేసిన వారిని కాపాడే ప్రయత్నం చేస్తే బీజేపీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతాయని హెచ్చరించారు.చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలు, ఆదర్శాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని, విగ్రహాలను ధ్వంసం చేయడం ద్వారా ఆ మహానేత మహిమను తగ్గించలేరని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## సంఘాలది కపట నాటకం
# సర్కార్‌ది స్నేహ హస్తం...!

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం మాత్రం జర్నలిస్టుల పట్ల అత్యంత సానుకూలంగా ఉంది“ అని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ స్పష్టం చేసింది.మంగళవారం సమాచార శాఖ కమిషనర్‌ను కలిసిన అనంతరం టి.ఎస్.జే.యు. నాయకులు మాట్లాడుతూ సంఘాల మోసాన్ని నమ్మొద్దు: “గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టు నిధులు పక్కదారి పడుతున్నా, ఇన్సూరెన్స్ ఆగిపోయినా చోద్యం చూసిన కొన్ని సంఘాలు.. ఇప్పుడు తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రభుత్వంపై బురద చల్లుతున్నాయి. జీవో రూపకల్పనలో లోపాలకు కారణం ఆ సంఘాల తప్పుడు సలహాలే. ఇప్పుడు జర్నలిస్టులు తిరగబడేసరికి.. ప్లేట్ ఫిరాయించి ఆందోళనల పేరుతో కొత్త డ్రామాలు ఆడుతున్నాయి. జర్నలిస్టులు ఈ మోసాన్ని గమనించాలి“ అని టి.ఎస్.జే.యు. హెచ్చరించింది.

**ప్రభుత్వం సానుకూలం - కమిషనర్ భరోసా:**
“జర్నలిస్టుల సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందన చాలా సానుకూలంగా ఉంది. అర్హులైన జర్నలిస్టులకు అన్యాయం చేయడం ప్రభుత్వ ఉద్దేశం కాదని, గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్ది అందరికీ న్యాయం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు“ అని తెలిపారు.

**చర్చల్లోని ముఖ్యాంశాలు -విజయాలు:**ఇన్సూరెన్స్ పక్కా: జర్నలిస్టుల కుటుంబాలకు రక్షణగా నిలిచే ‘గ్రూప్ ఇన్సూరెన్స్‘ పథకాన్ని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని, త్వరలోనే దీనిపై నిర్ణయం



వెలువడుతుందని తెలిపారు.

**డెస్క్ జర్నలిస్టులకు గుర్తింపు:** క్షేత్రస్థాయి జర్నలిస్టులతో సమానంగా డెస్క్ జర్నలిస్టులకు కూడా ప్రభుత్వ పథకాలు, అక్రిడిటేషన్ వర్తింపజేసేలా జీవోలో మార్పులు చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

**చిన్న పత్రికలకు న్యాయం:** గతంలో మాదిరిగా కాకుండా, చిన్న పత్రికల ఎంపానెల్మెంట్ ప్రక్రియను సరళతరం చేసి, వాటికి అండగా ఉంటామని ప్రభుత్వం చెప్పినట్లు వెల్లడించారు.ప్రజా ప్రభుత్వంపై నమ్మకం ఉంది: కొన్ని సంఘాలు చేస్తున్న విష ప్రచారాన్ని నమ్మవద్దని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం జర్నలిస్టుల పక్షపాతని.. త్వరలోనే అన్ని సమస్యలకు సానుకూల పరిష్కారం లభిస్తుందని టి.ఎస్.జే.యు. ఆశాభావం వ్యక్తం చేసింది.ఈ కార్యక్రమంలో టి.ఎస్.జే.యు. రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని , ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తోకల, ఆర్గ నైజింగ్ సెక్రటరీ క్రాంతి తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన
# వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**వరంగల్ ప్రతినిధి: 31 డిసెంబర్,తరంగాలు:**కొత్త ఏడాదిడ కొత్త ఆశలుడ. కొత్త కోరికలుడ. కొత్త లక్ష్యాలుడ. కొత్త ఆశయాలుడ. కొత్త నిర్ణయాలుడ. కొత్త ఉత్సాహంతో కలకాలం ఉండాలని కోరుకుంటూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలందరికీ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సుభిక్షతను అందించాలని ఎంపీ ఆకాంక్షించారు. గత ఏడాది ప్రజల సహకారం, ఆశీర్వాదాలతో నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేయగలిగామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రైతులు, మహిళలు, యువత, కార్మికులు సహా అన్ని వర్గాల సంక్షేమానికి మరింత ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తానని తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో



ముందంజలో నిలిపేందుకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పనిచేస్తానని చెప్పారు. ఈ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో సంతోషాలు, శుభఫలితాలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## లింగల గణపురం వద్ద
# ఘోర రోడ్డు ప్రమాదం



**లింగల గణపురం, డిసెంబర్ 31 (తరంగాలు ప్రతినిధి)**:జనగామసూర్యాపేట జాతీయ రహదారిపై లింగల గణపురం మండలం వడిచర్ల సమీపంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ బండి శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడకు చెందిన సయ్యపురాజు, రాంప్రసాద్, లవ కుమార్, శరత్ కుమార్ రామగుండంలో జరిగిన కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తున్నారు.వడిచర్ల సమీపంలో జనగామ వైపు వెళ్తున్న డీసీఎం వాహనాన్ని రోడ్డుపక్కన నిలిపిన సమయంలో, నిద్రమత్తులో ఉన్న కారు డ్రైవర్ డీసీఎంను గమనించకుండా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న విజయవాడకు చెందిన సయ్యపురాజు విష్ణువర్ధన్ అలియాస్ బబ్లు (32) అక్కడికక్కడే మృతి చెందాడు.మిగిలిన ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో వారిని వెంటనే జనగామ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద సమాచారం అందుకున్న ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## జిల్లా ప్రజలందరికీ
# నూతన సంవత్సర శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



**వరంగల్ ప్రతినిధి: 31 డిసెంబర్,తరంగాలు:**వరంగల్ జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా అభివృద్ధిలో భాగంగా 2025 సంవత్సరంలో సాధించిన పురోగతి, మిగిల్చిన మధురస్మృతులు మరియు విజయాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ, వాటి సాధన కోసం అంకితభావంతో కృషి చేసిన అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరికీ కలెక్టర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.కొత్త సంవత్సరం 2026 జిల్లావాసులందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజలు చేపట్టిన ప్రతి కార్యం నిర్విఘ్నంగా విజయవంతం కావాలని, సమష్టి కృషితో వరంగల్ జిల్లా అభివృద్ధిలో మరిన్ని మైలురాళ్లు అధిరోహించి, రాష్ట్రస్థాయిలో ఆదర్శ జిల్లాగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.నూతన సంవత్సరం అందరికీ కొత్త ఆశలు, నూతన ఉత్సాహం, మరిన్ని విజయాలను అందించాలని కలెక్టర్ తన సందేశంలో పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ సర్పంచ్ చేయూత



**వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 31, తరంగాలు:** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బచ్చుల స్వామి మంగళవారం రాత్రి అనారోగ్యంతో ఆకస్మాత్తుగా మృతి చెందాడు.విషయం తెలుసుకున్న కొత్తపల్లి మాజీ సర్పంచ్ కమ్మగొని ఉమా రవీందర్ బుధవారం బచ్చుల స్వామి భౌతిక దేహానికి నివాళులర్పించారు. అనంతరం బాధ్యత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి కృష్ణమూర్తి, రాములు, బచ్చుల స్వామి, బ్రహ్మచారి, జన్ను రాములు, రాజబాబు, అల్లాడి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

## వరంగల్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్



**వరంగల్ ప్రతినిధి,డిసెంబర్ 31,తరంగాలు :** విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వరంగల్ అండర్ రైల్వే బ్రిడ్జి వద్ద గల ఓంకార్ భవన్లో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య వరంగల్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం వలన ప్రభుత్వ పాఠశాలలో అనేక రకాలైనటువంటి సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా విద్యావ్యవస్థలలో సమస్యలతో విలయతాండవం చేస్తున్న సందర్భం ఉందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని అదేవిధంగా సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డిఎస్ నాయకులు నిఖిల్, ప్రవీణ్, అరవింద్, మధుసూదన్, ఆర్యన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపిన

# ఐనవోలు గౌడ సంఘం కమిటీ సభ్యులు





**వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 31,తరంగాలు :** వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు ఐనవోలు గౌడ సంఘం కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ ఎంపిటిసి, కంటెస్టెంట్ సర్పంచ్ అభ్యర్థి బొల్లపెల్లి మధు ఆధ్వర్యంలో ఐనవోలు గౌడ సంఘం కమిటీ సభ్యులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం కమ్యూనిటీ హాల్, కాంపౌండ్ మంజూరు చేయాలనిగౌడ సంఘం కమిటీ సభ్యులతో కలిసి బొల్లెపెల్లి మధు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరారు. సానుకూలంగా స్పందించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ తో పాటు కాంపౌండ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. అడిగిన వెంటనే సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నాగరాజు కు ఐనవోలు గౌడ సంఘం సభ్యుల తరపున బొల్లెపెల్లి మధు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో పాటు జవహర్ బాల్ మంచ్ జిల్లా చైర్మన్ జన్నపు రెడ్డి రుగ్వేద్ రెడ్డి కి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అయినవోలు గౌడ సంఘం కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# లౌకికతే భారత పౌరసత్వానికి పునాది

-ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను నెరవేర్చే దిశగా సర్పంచ్ తొలి అడుగు
-ప్రతి పౌరునికి సమాన హక్కులు
-జాతీయ పౌర హక్కుల దినోత్సవంలో సర్పంచ్ చిటూరి రాజు స్పష్టం




**వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 31,తరంగాలు:** వర్ధన్నపేట మండల పరిధిలోని అంబేద్కర్ నగర్ గ్రామంలో జాతీయ పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చిటూరి రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశ కార్యక్రమానికి మండల తాహాసిల్దార్ విజయసాగర్, సీఐ శ్రీనివాస్, ఎస్సై సాయిబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిటూరి రాజు మాట్లాడుతూ, భారతదేశం లౌకికవాద దేశమని, మతం, కులం, వర్గం అనే తేడా లేకుండా ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించబడిన దేశమని స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛా హక్కులు ప్రతి భారతీయుడికి రక్షణగా నిలుస్తున్నాయని, భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ ప్రత్యేకతగా నిలుస్తోందని పేర్కొన్నారు. భారత పౌరుల స్వేచ్ఛను హరించే ప్రయత్నాలు దేశానికి ప్రమాదకరమని, అలాంటి చర్యలను దేశద్రోహ చర్యలుగా పరిగణించవచ్చని ఆయన హెచ్చరించారు. స్వేచ్ఛా భావప్రకటన, జీవన హక్కు, సమానత్వం వంటి మౌలిక హక్కులను కాపాడుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని అన్నారు. అదేవిధంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహానీయుల త్యాగాలను స్మరించుకోవడం మన ధర్మమని, వారి ఆశయాలకు అనుగుణంగా పాలన సాగించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో సర్పంచ్గా ఎన్నుకున్న ప్రజల విశ్వాసాన్ని వమ్ముచేయకుండా అహర్నిశలు గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విజయసాగర్, సీఐ శ్రీనివాస్, ఎస్సై సాయిబాబు, గ్రామ ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు,గ్రామ పెద్దలు,యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం



## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన పెంచుకోవాలి

## జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్

**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 31,తరంగాలు :** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన కల్పించాలని, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పటిష్ట అమలుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ అన్నారు. బుధవారం వరంగల్ ప్రాజెక్టు చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారి విద్యా అధ్యక్షతన సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో వరంగల్లోని పద్మశాలి భవన్ కొత్తవాడలో సెక్టార్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ పాల్గొని గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్వాడి టీచర్ల యొక్క సేవలు గొప్పవని అన్నారు. మొదటి కాన్పులో ఆడపిల్ల జన్మించి రెండవ కాన్పు ధరించినప్పుడు వారు లింగ నిర్ధారణ పరీక్షలకు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వారిని నిశితంగా ఎల్లప్పుడూ పరీక్షించాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది సమన్వయముతో పనిచేసి మాతా శిశువు సేవలు అందించాలని కోరారు. చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారి విద్యా మాట్లాడుతూ ప్రతి మహిళ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అదేవిధంగా అంగన్వాడీ టీచర్లు తమ గ్రామ పరిధిలో మీ మహిళలకు మహిళా శిశు సంక్షేమ శాఖ యొక్క సర్వీసుల పట్ల అవగాహన కలిగించాలని తెలిపారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ పావని మాట్లాడుతూ పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిషేధ చట్టం, అంతర్గత ఫిర్యాదుల కమిటీ, లోకల్ కమిటీ మరియు షి బాక్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. కొత్త వాడ సెక్టార్ సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు సెంటర్ పరిధిలోని పిల్లల యొక్క గ్రోత్ మానిటరింగ్, ఎఫ్ సి ఆర్ , అన్ని రకాల రిపోర్టులు ఎల్లప్పుడూ అప్డేట్ చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ స్వరూప, ఆరోగ్య కార్యకర్త విజయ, అంగన్వాడి టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

# ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వరంగల్ ప్రతినిధి: 31 డిసెంబర్,తరంగాలు:** కొత్త ఏడాది, కొత్త ఆశలు,కొత్త కోరికలు, కొత్త లక్ష్యాలు,కొత్త ఆశయాలు, కొత్త నిర్ణయాలు, కొత్త ఉత్సాహంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సుభిక్షతను అందించాలని ఆకాంక్షించారు. గత ఏడాది ప్రజల సహకారం, ఆశీర్వాదాలతో నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేయగలిగామని తెలిపారు.రాబోయే రోజుల్లో రైతులు, మహిళలు, యువత, కార్మికులు సహా అన్ని వర్గాల సంక్షేమానికి మరింత ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తానని స్పష్టం చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు ప్రజలతో, ప్రభుత్వంతో సమన్వయంగా పనిచేస్తానని అన్నారు. ఈ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో సంతోషాలు, శుభఫలితాలు తీసుకురావాలని కోరుకుంటూ తెలంగాణ రాష్ట్ర మరియు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## వద్దిరాజు నారాయణ- వెంకటనరసమ్మ

# జ్ఞాపకార్థం దుస్తులు పంపిణీ




**క్రైస్తవ పాస్టర్,పాస్టరమ్మలకి నూతన వస్త్రములు బహుకరించి,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ రవిచంద్ర**

**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 31,తరంగాలు:** మండిబజార్ నిజాంపురలోని సెంటెనరి ట్రినీటి బాప్టిస్ట్ చర్చిలో వరంగల్ క్రిస్టియన్ సొసైటీ ఐక్య వేదిక వారి ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని సుమారు 300 మంది పాస్టర్స్, పాస్టరమ్మ లకీ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర వారి తల్లిదండ్రులైన కీ,శే వద్దిరాజు నారాయణ వెంకటనరసమ్మ జ్ఞాపకార్థం క్రిస్మస్ మరియు రాబోయే నూతన సంవత్సరం సందర్భంగా నూతన వస్త్రములను కానుకగా జరిగింది.బుధవారం వద్దిరాజు రవిచంద్ర వ్యక్తిగత సహాయకులు వీణవెంక కిరణ్ కుమార్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు, అనంతరం పలువురు పాస్టర్స్ మాట్లాడుతూ మా కుటుంబ పెద్దగా వద్దిరాజు రవిచంద్ర ప్రతి సంవత్సరం వారితో పాటు ఎంతోమంది బీద కుటుంబాలకి అండగా నిలిచి సహాయ సహకారాలు అందించడం చాలా గొప్ప విషయం వారి సేవలకు దాతృత హృదయానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ క్రైస్తవ ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రెవ" గంధం అరుణ్ జేమ్స్, చైర్మన్ సరిగోమ్ముల దీన్ దయాల్. వైస్ చైర్మన్ ఎమ్మెస్ రాజు పాస్టర్, ఎమ్మెస్ శామ్యూల్, స్థానిక సంఘ కాపరి డాక్టర్ బి వినయ్ కుమార్ స్థానిక పాస్టర్స్ అబ్రహం.



వస్కూల వివేక్. జేమ్స్ ఎవరైజర్. రాజు. ప్రమోద్ కుమార్ తో పాటు స్థానిక నిజాంపూర్ చర్చ్ ప్రెసిడెంట్ పీకే విజయ్ కుమార్, జేజే విల్సన్, పెన్ను శ్రీనివాస్ మరియు రవిచంద్ర యువసేన సభ్యులు సిరిమల్ల కిరణ్, ఎండి షారుక్, నాగపురి రమేష్, నన్నవరపు సందీప్, ఏరుకొండ వినయ్, సమీర్, మహమ్మద్ సుభాన్ పాషా, మహమ్మద్ అజారుద్దీన్, మరియు స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాస్టర్స్ పెద్దఎత్తున పాల్గొన్నారు..

# జాతర ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలి

**మొదటిపేజీ తరువాయి** అనంతరం సమీక్షా సమావేశంలో వారు పాల్గొనగా దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్య, విద్యుత్, ఆర్టీసీ,పంచాయతీరాజ్,ఆర్అండ్బి, సాగునీటి పారుదల,ఎక్సైజ్,అగ్నిమాపక, ఇతర శాఖల అధికారులతో ఆయా శాఖల ఆధ్వర్యంలో చేయాల్సిన జాతర ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యే,కలెక్టర్ సమీక్షించారు.ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తిచేసి ప్రశాంతంగా సాగే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. జాతరలో ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఉండాలన్నారు.జాతరకు లక్షలాది మంది భక్తులు తరలి వస్తుంటారు కాబట్టి వాహనాల పార్కింగ్ సమస్య తలెత్తకుండా తగిన స్థలాలను గుర్తించి ఏర్పాట్లు చేయాలన్నారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు చుట్టుపక్కల రైతులతో మాట్లాడి పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని, సంబంధిత రైతులకు ఐదు వేల పరిహారం అందజేయాలన్నారు. జాతరకు వచ్చే రహదారులలో మూలమలుపులు ఎక్కువగా ఉన్నాయని వాటి వద్ద తగిన జాగ్రత్త చర్యలు అధికారులు చేపట్టాలన్నారు. భక్తులు స్నానాలు చేసే ఎస్సారెస్పీ కెనాల్ లో తగిన నీరు ఉండేవిధంగా, అదేవిధంగా అగ్రంపహాడ్ చెరువు వద్ద కూడా సాగునీటి పారుదల శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమావేశం అనంతరం జాతర ఏర్పాట్లపై సమీక్ష చేసుకుని స్థల పరిశీలన చేసి తగిన చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి సౌకర్యం మెరుగ్గా ఉండాలని, అదనంగా నీటి వసతులు కల్పించాలని మిషన్ భగీరథ శాఖ అధికారులకు సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, ఎక్కడ కూడా విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్ల వెంట తప్పనిసరిగా విద్యుత్ దీపాలు ఉండాలన్నారు. అదనంగా పోల్స్ ఏర్పాటు చేసి లైట్స్ పెట్టాలన్నారు. రోడ్లు బాగుండాలని, రోడ్లకు ఇరువైపులా జంగల్ క్లియరెన్స్ చేయించాలన్నారు. జాతరలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వాహనం అందుబాటులో ఉండాలన్నారు. జాతర లో గుడుంబా నియంత్రణ కు పోలీస్, ఎక్సైజ్



శాఖలు సంయుక్తంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆలయ ప్రాంగణంలో పటిష్ట క్యూలైన్లు ఏర్పాట్లు చేయాలన్నారు. పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. వచ్చేనెల 20వ తేదీన మరోసారి జాతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలోనే అగ్రంపహాడ్ సమ్మక్క, సారలమ్మ జాతర..పెద్ద జాతర అని, ఈ జాతరకు సుమారుగా పది నుండి 12 లక్షలు మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకునేందుకు వస్తారని అన్నారు. ఇక్కడ దర్శనం చేసుకున్న అనంతరం మేడారానికి భక్తులు తరలి వెళ్తుంటారని పేర్కొన్నారు. లక్షల సంఖ్యలో భక్తులు దర్శనం కోసం వస్తుంటారు కాబట్టి జాతరకుపటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జాతర ఏర్పాట్లు, నిర్వహణ పై మరోసారి సమీక్ష చేయనున్నట్లు పేర్కొన్నారు. వివిధ శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆలయ ఈవో నాగేశ్వర్ రావు మాట్లాడుతూ జాతర నిర్వహణకు దేవాదాయ శాఖ తరపున ఏర్పాట్లు పూర్తి చేస్తామని అన్నారు. గతంలో 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని ఈ జాతరకు వంద సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, పరకాల ఏసిపి సతీష్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్, పంచాయతీ రాజ్ ఈఈ ఆత్మారామ్, ఆర్టీసీ డిఎం దరంసింగ్, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు అగ్రంపహాడ్, అక్కంపేట, చౌళ్లపల్లి సర్పంచులు మహేందర్, సాంబయ్య, రాజేశ్వరరావు, వివిధ గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను

## పరామర్శించిన రాయపురం సాంబయ్య




**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 31,తరంగాలు** : ఖిలా వరంగల్ పడమర కోటకు చెందిన మైదం ఎలీషా కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య పరామర్శించారు.పడమర కోటకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మైదం క్రాంతి తల్లి మైదం ఎలీషా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య మృతురాలు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఎలీషా భర్త మైదం రత్నం, వారి కుమారులు జయంత్, బాబు, అశోక్,క్రాంతి కుమార్ లతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

### వరంగల్ కాంగ్రెస్ సేవ దళ్ అధ్యక్షులు మోహన్ గౌడ్



**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 31,తరంగాలు** :నూతన సంవత్సర సందర్భంగా.. ప్రజా ప్రతినిధులకు, పార్టీ నేతలకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు, ప్రజలందరికీ నూతన సంవత్సర – 2026 శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని వరంగల్ కాంగ్రెస్ సేవ దళ్ అధ్యక్షులు మోహన్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం ఎదురైన సవాళ్లను అధిగమించి, కొత్త సంవత్సరం శాంతి, సౌభాగ్యం, సంతోషం, ఆరోగ్యం, అభివృద్ధితో నిండి ఉండాలని,ప్రజల జీవితాల్లో ఆనందం పెరగాలని, రైతులకు మంచి పంటలు, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు విజయాలు, మహిళలకు భద్రత, వృద్ధులకు ఆదరణ లభించాలని వారు కోరారు. సమాజంలో సౌహార్దం, ఐక్యత పెరిగి రాష్ట్రం, దేశం మరింత అభివృద్ధి సాధించాలని మోహన్ గౌడ్ ఆకాంక్షించారు.

## గూడూరులో ఎలక్ట్రికల్

# బైక్ షో రూం ప్రారంభం



**గూడూరు డిసెంబర్ 31 (తరంగాలు)** :మహబూబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని అంగడి సెంటర్ వద్ద జీకె మోటర్స్ ఎలక్ట్రికల్ బైక్ షో రూంను గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునిత కొమ్మాలు నాయక్ బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పెట్రోల్,డిజిల్ వాహనాలతో వాయు కాలుష్యం,శబ్ద కాలుష్యంతో వాతావరణం కలుషితమవుతుందన్నారు. రోజు రోజుకు పెరుగు తున్న పెట్రోల్ ధరలతో బైక్ ల నిర్వహణ ఖర్చు సామాన్యులకు భారంగా మారిందన్నారు. ఏటువంటి వాతావరణ కాలుష్యం లేకుండా ఏలక్ట్రికల్ బైక్ తో కేవలం రూ10 ఖర్చుతో 100కి.మీ ప్రయాణించ వచ్చునన్నారు. పూర్తి వివరాలకు 9030602177 సంప్రదించగలరని తెలిపారు.ఈకార్య క్రమంలో ప్రోవగుగులోత్ కిషన్ కవిత , కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్ళపెల్లి రవీందర్ రావు , మాజీ ఎంపీపీ నూనవత్ రమేష్, బూరసుమన్,పొడుపుగంటి మధు,మాజీ సర్పంచ్ లు నూనావత్ శాంతి క్రిష్ణ , గుగులోత్ తారమ్మ,హచ్య ,లచ్చిరాం,బాధవత్ రవి,భిక్షపతి,గుగులోత్ రాజు, పులిగిల్ల శ్రీశైలం,కొడ్తిమాట్ తండా లకావత్ వసంత ప్రవీణ్,రేఖ శ్రీను,ఎద్దుకుమార్ ఫరిద్,మచ్చ వెంకన్న ,ముంజాల సంజీవ, ముంజాల సదానందం,బుడిగె మల్లేష్ భానోత్ రమేష్ ,గుగులోత్ సోమ్లా ,భానోత్ లచ్చిరాం,మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకూ

# పోరాటం ఆగదు

మొదటిపేజీ తరువాయి

ఉద్యుతం చేస్తామని, ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకూ ఎత్తిన పిడికిలిని దించబోమని ఆమె స్పష్టంగా చెప్పారు. ఈ ఉద్యమం కేవలం డిమాండ్ మాత్రమే కాదని, ఉద్యమకారుల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని ఆమె అన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తప్పనిసరిగా అమలు చేయాల్సిందేనని కవిత డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునేంతవరకూ ప్రజాక్షేత్రంలో ప్రశ్నిస్తూనే ఉంటామని,





అవసరమైతే ఉద్యమాన్ని మరింత బలంగా కొనసాగిస్తామని ఆమె హెచ్చరించారు. తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల పట్ల ప్రభుత్వ వైఖరి మారాల్సిన అవసరం ఉందని కవిత ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## కులాంతర వివాహాలపై కొనసాగుతున్న




**హైదరాబాద్, డిసెంబర్ 31,(తరంగాలు ప్రతినిధి)::**ఇరవై ఒకటవ శతాబ్దంలోకి అడుగుపెట్టినప్పటికీ, సమాజంలోని కొంతమంది ఆలోచనలు ఇంకా చీకటి యుగంలోనే నిలిచిపోయాయి. కులాంతర వివాహం చేసుకున్నారనే ఒక్క కారణంతో యువత ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు దేశవ్యాప్తంగా తరచూ వెలుగులోకి వస్తున్నాయి. ప్రేమించుకోవడం నేరంగా మారుతుండగా, కుటుంబ గౌరవం పేరుతో హత్యలకు పాల్పడటం అత్యంత దారుణంగా మారింది. రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛ, వ్యక్తిగత ఎంపిక హక్కు గ్రామాల గడప దాటితే ఎందుకు అర్థం కావడం లేదన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. చట్టాలు ఉన్నాడ భయం లేని నేరస్థులుగౌరవ హత్యల్ని అరికట్టేందుకు చట్టాలు, న్యాయస్థానాల ఆదేశాలు, మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, నేరస్థుల్లో భయం కనిపించడం లేదు. కేసులు నమోదు అయినా, విచారణ సంవత్సరాల తరబడి సాగడం, శిక్షలు ఆలస్యం కావడం నేరాలకు ప్రోత్సాహంగా మారుతోంది. బాధితుల కుటుంబాలకు రక్షణ కల్పించడంలో పోలీస్ వ్యవస్థ వైఫల్యం



ఆరోపణలకు దారితీస్తోంది. “చేసినా తప్పించుకోవచ్చు” అన్న భావన గ్రామస్థాయిలో బలపడటం గౌరవ హత్యలు ఆగకపోవడానికి ప్రధాన కారణంగా మారింది. సమాజపు మౌనండ నేరానికి పరోక్ష సహకారంఇలాంటి ఘటనల తర్వాత కొద్దిరోజులు ఆగ్రహం వ్యక్తమవుతుంది. కొవ్వొత్తుల ప్రదర్శనలు, ప్రకటనలు వస్తాయి. కానీ ఆపై మళ్లీ మౌనం అలుముకుంటుంది. చాలా చోట్ల గ్రామ పెద్దలు, బంధువులు, చుట్టుపక్కలవారు నేరానికి వ్యతిరేకంగా నిలబడకుండా మౌన ప్రేక్షకులుగా మారుతున్నారు. యువత తమ ప్రేమను ప్రకటిస్తే కుటుంబం దూరం చేస్తోంది. ప్రాణ భయంతో కొందరు జంటలు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంటోంది. ఈ మౌనం, ఈ భయమే గౌరవ హత్యలకు ఊతమిస్తోంది. పరిష్కారం కఠిన అమలులోనే ఉందిగౌరవ హత్యలకు అడ్డుకట్ట వేయాలంటే చట్టాల అమలు కఠినంగా ఉండాల్సిందే. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు, తక్షణ రక్షణ చర్యలు, దాడులకు పాల్పడిన వారిపై రాజీ లేకుండా శిక్షలు విధించాల్సిన అవసరం ఉంది. అంతకన్నా ముఖ్యంగా కుల భావజాలాన్ని ప్రశ్నించే సామాజిక చర్చ అవసరం. ప్రేమను నేరంగా కాకుండా మానవ హక్కుగా గుర్తించే దిశగా సమాజం ముందడుగు వేయాల్సిన సమయం ఆసన్నమైంది. హత్యలతో గౌరవం నిలబడదుడ ప్రేమకు భద్రత కల్పించినప్పుడే నిజమైన గౌరవం నిలుస్తుంది.

## తెలంగాణలో

# మాదకద్రవ్యాల ముప్పు

### పెరుగుతున్న కేసులు, యువతపై ప్రభావం

### ఎన్డీపీఎస్ కేసుల్లో 30 శాతం వృద్ధి

### డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యంగా ఈగల్ ఫోర్స్ చర్యలు



**హైదరాబాద్, డిసెంబర్ 31,(తరంగాలు ప్రతినిధి):**రాష్ట్రంలో మాదకద్రవ్యాల లభ్యత పెరుగుతుండటం, యువత మత్తుకు బానిసలవుతుండటం తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు అనే తేడా లేకుండా డ్రగ్స్, గంజాయి పట్టుబడుతున్న ఘటనలు పెరుగుతున్నాయి. ఈ ఏడాది ఎన్డీపీఎస్ కేసుల సంఖ్య 30 శాతం పెరగడం తెలంగాణలో మత్తు మూలాలు ఏ స్థాయిలో విస్తరించాయో స్పష్టంగా చూపిస్తోంది.గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాంటీ నార్కోటిక్ టీమ్‌ను ఈ ఏడాది జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ‘ఈగల్ ఫోర్స్’గా మార్చింది. డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యంగా ఈ ప్రత్యేక దళం పనిచేస్తోందని ప్రభుత్వం ప్రకటించింది. గతంతో పోల్చితే 39 శాతం యువత డ్రగ్స్‌కు బానిసలవడం దురదృష్టకరమని అధికారులు పేర్కొంటున్నారు.డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం, 2023లో రూ.94.39 కోట్ల విలువైన డ్రగ్స్‌ను, 2024లో రూ.139.69 కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకోగా, ఈ ఏడాది రికార్డు స్థాయిలో రూ.172.93 కోట్ల విలువైన సింథటిక్ డ్రగ్స్, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఏడాది ఎన్డీపీఎస్ కేసుల్లో 81 మందికి శిక్ష పడినట్లు తెలిపారు.డ్రగ్స్ పెడ్లర్ల నుంచి సుమారు రూ.41.47 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసినట్లు డీజీపీ వెల్లడించారు. రాష్ట్రంలో విస్తరిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టామని, ఈ ఏడాది మొత్తం 571 కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. అలాగే 47,881 మందిని యాంటీ డ్రగ్ సోల్జర్స్‌గా నమోదు చేసినట్లు తెలిపారు.కల్తీ కల్లు కేసుల్లో రూ.42 కోట్ల విలువైన ఆల్ప్రజోలం స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించిన డీజీపీ, ఇప్పటివరకు 2,337 కేసుల్లో 26,988 కిలోల డ్రగ్స్‌ను నిర్వీర్యం చేసినట్లు తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం సమన్వయంతో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న హర్షికకు

# వాక్ ఫౌండేషన్ చేయూత



**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 31,తరంగాలు** :అనారోగ్యంతో బాధపడుతున్న హర్షికకు వాక్ ఫౌండేషన్ చేయూత హర్షిక తండ్రికి రూ. 12 వేల చెక్కు అందజేసిన డాక్టర్ వన్నాల వెంకట రమణవరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 31,తరంగాలు :అనారోగ్యంతో బాధపడుతున్న హర్షికకు వాక్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేసి డాక్టర్ వన్నాల వెంకటరమణ చేయూతనందించారు.గత నెల వరంగల్ జిల్లా దేశాయిపేట బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు విప్ప సుధాకర్ కూతురు హర్షిక తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం గార్డియన్ ఆసుపత్రి లో చేరింది.ఆ సమయంలో డాక్టర్ వన్నాల వెంకట రమణ ఊర్లో లేకపోవడం వలన సుధాకర్ కూతురు ఆరోగ్య సమస్యని ఫోన్ ద్వారా సుధాకర్ తో మరియు డాక్టర్ కాళిప్రసాద్ తో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. గత నెల ఈ సంఘటన జరిగినప్పుడు వాక్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం చేస్తా అని మాట ఇవ్వడం జరిగింది.బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ వారి గృహానికి వెళ్లి హర్షిక ఆరోగ్య క్షేమాలు తెలుసుకుని వాక్ ఫౌండేషన్ ద్వారా వారికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.వారి వెంట కాశీబుగ్గ మండల అధ్యక్షుడు అపురూప రజనీష్ నేత , సీనియర్ బీజేపీ నాయకులు కొంతం సంగీత , 13 వ డివిజన్ మాజీ అధ్యక్షుడు జన్ను సుబ్రమణ్యం మరియు తదితరులు పాల్గొన్నారు.